# టూరిస్టు నాయకుల మాటలు నమ్మొద్దు

- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నాన్ లోకల్.. నేను పక్కా లోకల్
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా'

కోటగిరి, నవంబర్ 15 : కొందరు నాయకులు టూరిస్టుల్లా వస్తుంటారని వారిని ప్రజలు నమ్మొద్దని బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. పొతంగల్ మండలంలోని బర్ధిపూర్, కల్లూర్, కొడిచెర్ల, పాత పొతంగల్, కొత్త పొతంగల్, హంగర్గా, జల్లాపల్లి ఫారం, జల్లాపల్లి అబాదిలో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోచారానికి గ్రామాల్లో మహిళలు మంగళహారతులు, పూలు చల్లుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో బాన్సువాడను అభివృద్ధి పథంలో నడిపానని, ప్రజలకే తన జీవితం అంకితమని అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మ్యానిఫెస్టో విడుదల చేశారని తెలిపారు. వేల కోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని అన్నారు. తనకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. స్పీకర్ ఆధ్వర్యంలో కల్లూర్, పొతంగల్ తదితర గ్రామాల్లోని పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బర్ధిపూర్, పొతంగల్‌లో పలు కుల సం ఘాల వారు మద్దతూ తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాన పత్రా లు అందజేశారు. జడ్పీటీసీ శంకర్‌పటేల్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కిశోర్ బాబు, వైస్ ఎంపీపీ గంగాధర్, ఆయా గ్రామాల సర్పంచులు హన్మంతు, లక్ష్మి, పుష్పలత, వర్ని శంకర్, సునీత విజయ్‌పటేల్, అమీనాబీ, వివేక్, ఎంపీటీసీలు సుజాత, కేశ వీరేశం, ఉమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



కల్లూర్ ప్రచారంలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి



కల్లూర్‌లో మంగళ హారతులతో పోచారానికి ఘనంగా స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

**పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలి**

బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/బాన్సువాడ టౌన్/ వర్ని/కోటగిరి/రుద్రూర్/చందూర్, నవంబర్ 15 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం బాన్సువాడ పట్టణంతోపాటు బాన్సువాడ రూరల్ మండలం, నస్రుల్లాబాద్, బీర్కూర్, కోటగిరి, వర్ని, రుద్రూర్, చందూర్ మండల కేంద్రాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నిక ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు.

**నేడు వర్ని మండలంలో పోచారం ప్రచారం**

వర్ని, నవంబరు 15 : వర్ని మండలంలో పోచారం గురు వారం ప్రచారం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు గిరి తెలిపారు. మండలంలో ని తగిలేపల్లి, రూప్లానాయక్ తండా, సక్రు నాయక్ తండా, పాత వర్ని, హుమ్నాపూర్, నెహ్రూనగర్, వకీల్ ఫారం, శ్రీనగర్ గ్రా మాల్లో స్పీకర్ ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



చందూర్‌లో నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న పోచారం రవీందర్ రెడ్డి

## పోచారం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ టౌన్, నవంబర్ 15 : బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పోచారం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ బాన్సువాడ పట్టణ సీనియర్ నాయకుడు, మాజీ సొసైటీ డైరెక్టర్ రవికుమార్ చౌహాన్, అన్నపూర్ణ హోటల్ విఠల్, కాంగ్రెస్ పార్టీ నుంచి ఆజామ్, నిషాత్, అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు.

## వర్నిలో పార్టీ కార్యాలయం ప్రారంభం



వర్నిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రవీందర్ రెడ్డి

వర్ని, నవంబరు 15 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి తనయుడు పోచారం రవీందర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు గిరి, గోపాల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

### బాన్సువాడ బరిలో ఏడుగురు అభ్యర్థులు

బాన్సువాడ, నవంబర్ 15 : బాన్సువాడ నియోజకవర్గంలో బుధవారంతో నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసింది. బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి 19 నామినేషన్లు దాఖలయ్యాయి. వాటిలో ఇద్దరి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 17 మంది అభ్యర్థుల్లో బుధవారం 10 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే స్థానానికి ఏడుగురు అభ్యర్థులు బరిలో నిలిచారని రిటర్నింగ్ అధికారి, బాన్సువాడ ఆర్డీవో భుజంగరావు తెలిపారు.

## రాబందులొచ్చాయి.. తరిమి కొట్టండి

### యువ ఆత్మీయ సమ్మేళనంలో డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, డాక్టర్ రవీందర్‌రెడ్డి

బాన్సువాడ/బాన్సు వాడ రూరల్, నవంబర్ 15 : ప్రశాంతంగా ఉన్న బాన్సువాడ నియోజకవర్గంలో అల్లర్లు సృష్టించేందుకు రాబందులు వలస వచ్చాయని, వాటిని ఓటుతో తరిమికొట్టాలని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సురేందర్‌రెడ్డి, డాక్టర్ రవీందర్‌రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. బాన్సువాడ మండలం సోమేశ్వర్ శివారులో బుధవారం నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని ఉత్సాహం నింపారు. అనంతరం మాట్లాడుతూ.. స్పీకర్ పోచారం రూ.10వేల కోట్లతో బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం తో బీఆర్ఎస్ నుంచి మరోసారి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న ఆయనకు ప్రజలు భారీ మెజార్టీని అందించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం యువతను ఔర్ఏక్ దక్కా.. కేసీఆర్, పోచారం పక్కా అనే పాటపై పోచారం బ్రదర్స్ స్టెప్పులు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, యువజన విభాగం మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రశాంత్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ద్రోణవల్లి సతీశ్, ఎజాస్, శ్రీధర్, కృష్ణారెడ్డి, వెంకట్రాంరెడ్డి, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

**యువ ఆత్మీయ సమ్మేళనానికి తరలిన యువకులు, నాయకులు**

బాన్సువాడ టౌన్/నస్రుల్లాబాద్, నవంబర్ 15 : బాన్సువాడ పట్టణం, బాన్సువాడ మండలం, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల నుంచి బుధవారం సోమేశ్వర్ గ్రామ శివారులో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనానికి యువకులు, నాయకులు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు.



యువ ఆత్మీయ సమ్మేళనంలో నృత్యాలు చేస్తున్న పోచారం బ్రదర్స్



యువ ఆత్మీయ సమ్మేళనానికి తరలి వచ్చిన యువకులు

ఆజ్ కీ తస్వీర్



## బహు పసంద్‌గా 'మిర్చీలు'

పొతంగల్‌లో రోడ్డు పక్కనే ఓ హోటల్ నిర్వాహకుడు బండిపై మిర్చీలు వేస్తున్నాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి బండి దగ్గరకు వెళ్లాడు. స్వయంగా మిర్చీలు వేసి వాటిని రుచి చూశారు.

– కోటగిరి, నవంబర్ 15